


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప

సోమవారం 30 జూన్ 2025

పేజీలు - 08




## పనితీరు మారకుంటే...

# గుడ్‌బై చెప్పేస్తా!

మీ గ్రాఫ్ పెరుగుతుందా? తగ్గుతుందా? పరిశీలిస్తున్నా

ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జులను హెచ్చరించిన సీఎం చంద్రబాబు

తెలుగుదేశం విస్తృతస్థాయి సమావేశంలో జిల్లా నేతలు

కడప బ్యూరో - మేజర్‌న్యూస్

2029 ఎన్నికలే నా టార్గెట్. పనితీరు బాగాలేని వారికి మొహమాటం లేకుండా గుడ్ బై చెప్పేస్తా. వచ్చే ఎన్నికల్లో గెలిచేందుకు కౌంట్‌డౌన్ పెట్టుకుని పని చేస్తున్నామని అని టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి  నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఎమ్మెల్యేలను, టీడీపీ నేతలను ఆయన హెచ్చరించారు. ఆదివారం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో సీఎం చంద్రబాబు అధ్యక్షతన తెలుగుదేశం విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి టీడీపీ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులు, పరిశీలకులు హాజరయ్యారు. జిల్లా నుంచి టీడీపీ కడప జిల్లా అధ్యక్షుడు ఆర్. శ్రీనివాస రెడ్డి, ఎమ్మెల్యేలు ఆర్. మాధవీ రెడ్డి(కడప), పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, నంద్యాల వరదరాజుల రెడ్డి (ప్రొద్దుటూరు), పుట్టా సుధాకర్ యాదవ్(మైదుకూరు), ఎమ్మెల్సీ రామ్ గోపాల్ రెడ్డి, పార్టీ నేతలు పోరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి), రితేష్ రెడ్డి(బద్వేల్),  సి. భూపేష్ సుబ్బరామిరెడ్డి (జమ్మలమడుగు), బచ్చల పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ..   2029 ఎన్నికలే తన టార్గెట్. పనితీరు బాగాలేని వారికి మొహమాటం లేకుండా గుడ్ బై చెప్పేస్తానని, వచ్చే ఎన్నికల్లో గెలిచేందుకు కౌంట్‌డౌన్ పెట్టుకుని పని చేస్తున్నామని స్పష్టం చేశారు. ఏళ్లను, నెలలను, రోజులను గంటలను కూడా లెక్కిన్నాననన్నారు. తానా, ఆటాలు అంటూ ఫారెన్ ట్రిప్పులు వద్దని హెచ్చరించారు. ప్రజాప్రతినిధుల గ్రాఫ్ పెరుగుతుందా? తగ్గుతుందా? అనేది పరిశీలిస్తున్నానని చెప్పారు. ... మిగతా 2పేజీలో



# ఆగింది.. పక్కా?



- పక్కా గృహాల నిర్మాణంలో తీవ్ర జాప్యం
- మంజూరై రెండేళ్లయిన పునాదులు పడని 15 వేల పీఎంఎవై గృహాలు
- జిల్లాకు మంజూరు 1,05,867 గృహాలు.. పూర్తయినవి 40వేల ఇళ్లు
- మరోసారి గడువు పెంచిన ప్రభుత్వం
- అయినా ఆసక్తి చూపని లబ్ధిదారులు
- ఎస్సీ, ఎస్టీ, బీసీ లబ్ధిదారులకు సర్కార్ అదనపు సాయం

కడప బ్యూరో- మేజర్‌న్యూస్

కడప జిల్లాలో పక్కా గృహాల నిర్మాణం ఆగిపోయినట్లు కనిపిస్తోంది. ఎన్ని గడువులు లక్ష్యాలు నిర్దేశించుకున్నా ఆశించిన ఫలితం కనిపించడం లేదు. ఇళ్ల నిర్మాణానికి లబ్ధిదారులు ముందుకు రావడం లేదు.  ప్రభుత్వం ఇచ్చే ఆర్థిక సహాయం రూ.1.80 లక్షలు సరిపోకపోవడం, నిర్మాణ ప్రాంతంలో సరైన మౌలిక వసతులు లేకపోవటమే ప్రధాన కారణంగా చెప్పవచ్చు. అయితే ఎస్సీ, ఎస్టీ, బీసీ లబ్ధిదారులకు ప్రభుత్వం ఇటీవల అదనపు ఆర్థిక సాయాన్ని ప్రకటించినా పెద్దగా స్పందన లేదు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం (పీఎంఏవై) కింద 1,05,867 గృహాలు మంజూరు అయితే నేటికీ 15,127 ఇళ్ల నిర్మాణమే ప్రారంభం కాలేదని తెలుస్తోంది. రెండేళ్లు గడిచిపోయినా కేవలం 40వేల ఇల్లు మాత్రమే పూర్తయినట్లు అధికారిక లెక్కలను బట్టి తెలుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం కొత్త ఇళ్ళను మంజూరు చేయకుండా పాత వాటిని పూర్తి చేసేందుకు 2026 మార్చి వరకు గడువు విధించింది.

జిల్లాలో పక్కా గృహాల నిర్మాణం సాగు..తూనే ఉంది. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం (పీఎంఏవై) కింద జిల్లాకు 1,05,867 గృహాలు మంజూరు అయితే నేటికీ 15,127 ఇళ్ల నిర్మాణమే ప్రారంభం కాలేదని తెలుస్తోంది. మిగతా 2పేజీలో



# కేసీ రైతులకు ఊరట..!



దువ్వూరు, మేజర్‌న్యూస్: జిల్లాలో ప్రధాన నీటి వనరుల్లో ఒకటైన కర్నూలు-కడప కాలువ ఆయకట్టు రైతుల్లో సాగునీటి విషయంపై ఆశలు చిగురిసు న్నాయి. కృష్ణానది బేసిన్‌లో కురుస్తు న్న వర్షాలకు నది తీరాన ఉన్న జలాశయాల్లో నీటిమట్టాలు పెరుగు తున్నాయి. దీంతో ముందుగా కాలువలకు నీరు ... మిగతా 4పేజీలో

## పూడికతీతపనులతో వంకలు,కుంటలకు

# మహర్దశ



రాజుపాళెం, మేజర్‌న్యూస్: గత టిడిపి ప్రభుత్వ హయాంలో జల సంరక్షణ పనులు నీరు-చెట్టు కింద పెద్ద ఎత్తున చేపట్టారు మళ్లీ ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో కుంటలు వంకలకు నిధులు మంజూరు చేశారు. అర్క వేముల గ్రామంలో రెండు కుంటలు ... మిగతా 3పేజీలో

# విందులో పాల్గొన్న ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డి



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** బద్వేలు నియోజకవర్గంలోని కాశినాయన మండలం ఇటుగుళ్ళపాడు గ్రామంలో వెలసిన శ్రీ ముచుకుందేశ్వర జ్ఞాన ప్రసూ నాంబ దేవాలయంలో శ్రీ పార్వతీ పరమేశ్వరుల శివాలయ పునఃనూతన విగ్రహ ప్రతిష్ఠా పూర్తయి 41రోజులు సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకు లు సర్పంచ్ శేషయ్య, ఆదినారాయణ రెడ్డి, బాలయ్య, కొండయ్య, రమణయ్య, చిన్నయ్యల ఆహ్వానం మేరకు ఆదివారం ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి తేనేటీ విం దులో పాల్గొన్నారు. వారితోపాటు మండల కన్వీనర్ హనుమంతు రెడ్డి, జిల్లా సెక్రెటరీ యాక్టివేట్ కన్వీనర్ ప్రభాకర్ రెడ్డి, అక్కంపేట రమణారెడ్డి, హుస్సేన్ రెడ్డి,సావిశెట్టిపల్లె కృష్ణారెడ్డి, నరసింహారెడ్డి, మిద్దెల జగన్మోహన్ రెడ్డి, వడ్డమాను నరసింహారెడ్డి, వంకమర్రి గురివిరెడ్డి, పులివీడు సర్పంచ్ తిమ్మారెడ్డి రఘునా థరెడ్డి, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు సాయి నారాయణ రెడ్డి పార్టీ నాయ కులు తదితరులు పాల్గొన్నారు.

# ఆగేంది..పక్కా?

(మొదటి పేజీ తరువాయి)

రెండేళ్లు గడిచిపోయినా కేవలం 39,468 ఇల్లు మాత్రమే పూర్తయినట్లు అధికారిక నివేదిక ప్రకారం తెలుస్తోంది. ఈ గణాంకాలను బట్టి చూస్తే పీఎంఏవై ఇళ్ల నిర్మాణం ఎంత మందకొడిగా సాగుతోందో ఊహించవచ్చు. అయితే ప్రభుత్వం 2026 మార్చి వరకు గడువు విధించడంతో అసంపూర్తి నిర్మాణాలపై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం (పీఎంఏవై) కింద జిల్లాలో చేపట్టిన పక్కాగృహాల నిర్మాణాలు నత్తనడకన సాగుతున్నాయి. రెండేళ్లు గడిచిపోతున్నా ఆశించిన మేరకు నిర్మాణాలు సాగటం లేదు. ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం అందించే రూ.1.80 లక్షలు ఆర్థిక సాయం సరిపోకపోవడం, నిర్మాణ లేఅవుట్ల ప్రాంతంలో సరైన మౌలిక వసతులు లేకపోవడంతో లబ్దిదారులు ఇళ్ల నిర్మాణానికి ఆసక్తి చూపలేదు. జిల్లాలో పీఎం ఏవై కింద అర్బన్, రూరల్ ప్రాంతాల్లో కలిపి 1,05,867 ఇల్లు మంజూర య్యాయి. ఇందులో అర్బన్ ప్రాంతాలకు 1,02,770 ఇల్లు, రూరల్ ప్రాంతాలకు 3,097 ఇల్లు కేటాయించారు. వీటి నిర్మాణం మొదట్లో వేగంగానే ప్రారంభమైనా తరువాత పూర్తిగా మందగించింది. అప్పట్లో ఇసుక అందుబాటులో లేకపోవడం, సిమెంట్, స్టీల్ ధరలు విపరీతంగా ఉండటం, ఇళ్ళ నిర్మాణ ప్రాంతంలో విద్యుత్ వంటి మౌలిక వసతులు లేకపోవడంతో లబ్దిదారులు వెనకడుగు వేశారు. ఫలితంగా నేటికీ 15,127 గృహాల నిర్మాణమే ప్రారంభం కాలేదని స్పష్టంగా తెలుస్తోంది. ప్రస్తుత అధికారిక గణాంకాలను చూస్తే.. బద్వేల్ నియోజక వర్గానికి 11,593 గృహాలు మంజూరు కాగా 5348 ఇల్లు మాత్రమే పూర్తయినట్లు తెలు స్తోంది. మిగిలినవన్నీ బిలోబేస్మెంట్, బేస్మెంట్, రూపలెవెల్, రూఫ్ కాస్ట్ దశల్లో ఉన్నాయి. మైదుకూరు నియోజకవర్గానికి 8,589 గృహాలు మంజూరు కాగా అం దులో 4,809 అయినట్లు తెలుస్తోంది. ప్రొద్దుటూరు నియోజకవర్గానికి 21,569 ఇల్లు కేటాయించగా కేవలం 3,231 ఇల్లు మాత్రమే పూర్తయినట్లు అధికారులు చెబుతున్నారు. జమ్మలమడుగు నియోజకవర్గానికి 10,125 గృహాలు మంజూరు కాగా వాటిలో 5,117 ఇళ్లు పూర్తయినట్లు తెలుస్తోంది. పులివెందుల నియోజ కవర్గానికి 19,872 గృహాలు మంజూరు కాగా అందులో 7,080 ఇల్లు పూర్తయ్యాయి. కమలాపురం నియోజక వర్గంలో 5,105 ఇల్లు మంజూరు చేయ గా 3,016 గృహాలు పూర్తయ్యాయి. కడప నియోజకవర్గానికి 23,868 గృహాలు మంజూరుచేయగా అందులో 6,610 పూర్తయినట్లు సమాచారం. రాజంపేట నియోజకవర్గంలోని సిద్ధవటం, ఒంటిమిట్ట మండలాలకు 2,049 గృహాలు మం జూరు చేయగా వాటిలో 1,160 గృహాలు పూర్తయినట్లు చెబుతున్నారు. ఇలా అర్బన్ ప్రాంతాల్లో 36,371 ఇళ్లు పూర్తయినట్లు తెలుస్తోంది. ఇక రూరల్ ప్రాం తాలకు సంబంధించి 3,097 గృహాలు మంజూరు కాగా వాటిలో కేవలం 219 మాత్రమే పూర్తయినట్లు అధికారులు చెబుతున్నారు. మిగిలిన గృహాలన్నీ వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయి. అయితే వాస్తవిక నిర్మాణాలకు అధికారులు చెబు తున్న లెక్కలకు కొంత వ్యత్యాసం ఉండవచ్చు.

**ఎస్సీ, ఎస్టీ, బీసీ లబ్దిదారులకు అదనపు సాయం..**

పీఎంఏవై కింద మంజూరైన ఇళ్లను 2025 మార్చినెలాఖరుకు పూర్తిచేయాల్సి ఉంది. వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్న ఇళ్లను పూర్తి చేయించేందుకు అధికారు లు తీవ్ర ప్రయత్నాలు చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టగా నే వంద రోజుల గృహ నిర్మాణాల ప్రణాళికను ప్రకటించింది. జిల్లాలో 10వేల గృహ నిర్మాణాలు పూర్తి చేయించాలని నిర్ణయించారు. కానీ ఆశించిన ఫలితం కనిపించలేదు. అనేక కారణాలతో ఇళ్ల నిర్మాణానికి లబ్దిదారులు పెద్దగా సుము ఖంగా లేరు. దీంతో అధికారులకు లక్ష్యాలు పూర్తి చేయడం తలకు మించిన భారంగా మారింది. రాష్ట్ర వ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొంది. దీంతో కూటమి ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ లబ్దిదారులకు అదనపు సాయం ప్రకటించింది. రూఫ్‌లెవెల్, రూఫ్‌కాస్ట్ దశల్లో ఉన్న ఇళ్ళకు అదనపు సాయం వర్తింపచేశారు. దీంతో కొంత మంది లబ్దిదారులు తమ ఇళ్ళను పూర్తి చేసుకోగలిగినా చాలా చోట్ల ఇళ్ళ నిర్మాణం ఆగిపోయినట్లు స్పష్టంగా తెలుస్తోంది. అయితే అనుకున్న లక్ష్యాలను మాత్రం అధికారులు చేరుకోలేకపోయారు. ఫలితంగా ప్రభుత్వం వివిధ దశల్లో ఉన్న ఇళ్లను 2026 మార్చి నెల చివరిలోపు పూర్తిచేయాలని గడువు విధించినట్లు తెలుస్తోంది. దీంతో అధికారులు లబ్ధిదారుల్లో అవగాహన కల్పించి సకాలంలో ఇళ్ల నిర్మాణం పూర్తి చేయించేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

# పనితీరు మారకుంటే.. గుడ్ బై చెప్పేస్తా!

కడప బ్యూరో – మేజర్ న్యూస్

**డబ్బులతో ఎన్నికల్లో గెలవలేము:..**

ప్రభుత్వాల కొనసాగింపు అనేది చాలా ముఖ్యమని, వైకుంఠపాళి అభివృద్ధి వద్దని సీఎం పిలుపునిచ్చారు. ప్రభుత్వాలు కొనసాగితే అభివృద్ధి జరుగుతుందని, సుస్థిరపాలన ఉంటే రాష్ట్రం బాగుంటుందని స్పష్టం చేశారు. 11 ఏళ్లుగా కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వమే ఉందని, అందుకే దేశం అభివృద్ధి చెందుతుందని వివరించారు. 2019 ఎన్నికల్లో మనమే గెలిచి ఉంటే రాష్ట్రం అభివృద్ధిలో అగ్రభాగాన ఉండేదన్నారు. డబ్బులతో ఎన్నికల్లో గెలవలేమనే విషయం స్పష్టమైందని, అభివృద్ధితో ఆదర్శంగా రాజకీయాలు చేద్దామని నేతలకు దిశానిర్దేశం చేశారు. గత ప్రభుత్వం తెచ్చిన బ్యాడ్ ఇమేజ్ పోగొట్టాలంటే చాలా సమయం పడుతుందని, కానీ టీడీపీకి ఉన్న బ్రాండుతో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తున్నారని చెప్పారు.

**ఎమ్మెల్యేల పనితీరు మారాలి:..**

తాను క్షేత్ర స్థాయిలో పరిస్థితిపై ఎప్పటికప్పుడు సమాచారం తెప్పించుకుం టున్నానని, అనేక మార్గాల ద్వారా సర్వేలు చేయిస్తున్నానని సీఎం చంద్రబాబు తెలిపారు. అన్ని సర్వేలను విశ్లేషించి వాస్తవాలను బేరీజు వేస్తున్నట్లు వెల్లడిం చారు. ఎమ్మెల్యేలతో నిన్నటి నుంచి రోజుకు నలుగురిని పిలిచి మాట్లాడుతు న్నానని ఇంక కొంతమంది తమ పనితీరు మారాల్సిందేనని తేల్చిచెప్పారు. పనితీరు మార్చుకుంటే బాగుంటుందని, లేకపోతే ఇక అంతే సంగతులంటూ హెచ్చరించారు. ఎంత పని చేశామనే అంశంతో పాటు ఎలా చేస్తున్నామనేది కూడా కీలకమని స్పష్టం చేశారు. పార్టీలోని ప్రతి ఒక్కరూ అదే తరహాలో ఆలోచన చేయాలని పిలుపునిచ్చారు. వారసులకు హ్యాండ్ హోల్టింగ్ ఇస్తాం కానీ దాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత వాళ్ల మీదే ఉంటుందని వివరించారు.

**చెప్పుకోవటంలో విఫలమయ్యాము..**

ప్రజలు ఇచ్చిన 94 శాతం స్ట్రైక్ రేట్?ను కాపాడుకోవాల్సిన బాధ్యత నేతలందరిపై ఉందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రజల్లో తృప్తి చూస్తూ భవిష్యత్తుపై భరోసా కల్పించాల్సిన బాధ్యత నాయకులపై ఎక్కువగా ఉంటుం దని అన్నారు. ఎన్నికల్లో గెలుపు కోసం నిర్మొహమాటంగా నిర్ణయాలు తీసుకున్నామని గుర్తుచేశారు. చేసిన మంచిని ప్రజలకు అర్థమయ్యేలా చెప్పుకో లేకపోవటం మనకున్న లోపమని నేతలకు చురకలంటించారు. 2014–19మధ్య అభివృద్ధి పరుగు పందెంలో చేసింది చెప్పుకోవటంలో విఫలమ య్యామని చెప్పారు. ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి సంక్షేమం ప్రజలకు చెప్పేందుకే జులై 2 నుంచి సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం అని వివ రించారు. గత ప్రభుత్వంలో నిర్వీర్యమైన దాదాపు 75 పథకాలు పునరుద్ధరిం చామని చెప్పారు.

**ప్రజా భద్రతే నాకు ముఖ్యం:..**

నిజం గడప దాటేసరికి అబద్దం ఊరంతా చుట్టి వచ్చేస్తోందని, అందుకే





వాస్తవాలను ప్రజలకు పదే పదే వివరించాలని చంద్రబాబు నేతలకు దిశానిర్దేశం చేశారు. వైఎస్సార్సీపీ తరహాలో బరితెగించిన పార్టీ దేశంలోనే లేదని, పేపర్, టీవీలను అడ్డం పెట్టుకుని దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఇదే కాకుండా సోషల్ మీడియా ద్వారా కూడా మహిళలను వేధిస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజా భద్రతే తనకు ముఖ్యమని, తప్పు చేసిన వారిని కఠినంగా శిక్షిస్తామని తేల్చిచెప్పారు. టెక్నాలజీతో ఆధారాలు సేకరిస్తున్నానని, ఎవ్వరినీ వదిలిపెట్టమని హెచ్చరించారు. కులం పేరుతో, మతం పేరుతో రెచ్చగొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పీఎం సూర్యఘర్ పథకం విషయాన్ని మీరు చేసే ప్రచారంలో ప్రధానాంశంగా తీసుకోవాలని నేతలకు సూచించారు. ఈ పథకాన్ని ఉపయోగించుకోగలిగితే కరెంట్ ఛార్జీలు కట్టాల్సిన అవసరం ఉండదన్నారు.

**అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నట్లే..: లోకేష్**

అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నట్లే వ్యవహరించాలని మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్న లోకేశ్ పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రజల్లో ఉంటూ వారి సమస్యలు పరిష్కరించేందుకు కష్టపడాలని సూచించారు. 151 సీట్లు 11 అయ్యాయంటే దానికి కారణం వారి అహంకారమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా కూడా తల్లికి వందనం అమలు చేశామని మంత్రి లోకేశ్ వెల్లడించారు. పద్ధతి ప్రకారం ఇచ్చిన ప్రతి హామీ పూర్తిచేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని తేల్చిచెప్పారు. దేశం మొత్తం తిరిగినా, ప్రపంచం మొత్తం తిరిగినా తిరిగి వచ్చేది మనం పవిత్ర దేవాలయంలా భావించే పార్టీ కార్యాలయానికేనని మంత్రి లోకేశ్ గుర్తుచేశారు. దేవాలయం లాంటి పార్టీ కార్యాలయంపై దాడిచేస్తే పట్టించుకోని పరిస్థితి ఆనాటి పాలనలో చూసామని ధ్వజమెత్తారు. పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలను మరువద్దని నాయుకులనీ కోరుతున్నానని అలానే పార్టీ పిలుపునిచ్చిన ప్రతి కార్యక్రమాన్ని సీరియస్?గా తీసుకోవాలని సూచించారు. మనం ఎక్కడ కూర్చోవాలో ప్రజలే నిర్ణయిస్తారని లోకేశ్ అభిప్రాయపడ్డారు. పార్టీ వ్యవస్థలో మహిళలను పెద్దఎత్తున భాగస్వాములను చేస్తామని మంత్రి స్పష్టం చేశారు.

**డోర్ టూ డోర్ ప్రచారం:..**

అనుబంధ విభాగాలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని మంత్రి లోకేశ్ తెలిపారు. పార్టీ సంస్థాగత నిర్మాణంపై దృష్టి సారించాలని అలానే జులై 5 నాటికి కమిటీలన్నింటినీ పూర్తిచేయాలని నేతలను ఆదేశించారు. సీనియర్లకు ఉన్న అనుభవం, యువతకు ఉన్న శక్తి రెండింటినీ జోడించాల్సిన అవసరం ఉందని అన్నారు. సీనియర్లే 4 దశాబ్దాలు పార్టీని ముందుకు తీసుకెళ్లారని అదేవిధంగా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని కూడా ఇంటింటికీ తీసుకెళ్లాలని దిశానిర్దేశం చేశారు. ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించాలని సూచించారు. నెల రోజుల పాటు తూచా తప్పకుండా అందరం డోర్ టూ డోర్ ప్రచారం చేసి సుపరిపాలనలో తొలి అడుగు– ఇంటింటికీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి లోకేశ్ పిలుపునిచ్చారు.

## వైవియు డిగ్రీ సెమిస్టర్ ఫలితాలలో ఎస్వీడిసి విద్యార్థుల జయభేరి




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** వైవియు విడుదల చేసిమ డిగ్రీ ఫలితాలలో స్థానిక శ్రీకృష్ణ గీతాశ్రమంలోని శ్రీవెంకటేశ్వర డిగ్రీ కళాశాల విద్యార్థులు 7 మంది 10 కి 10 జీపిఏతో సత్తా చాటారని కళాశాల కరస్పాండెంట్ హరినారాయణ తెలిపారు. 4వ సెమిస్టర్ ఫలితాలలో 10 జిపిఏ కు గానూ బిఎస్సీ జువాలజీ గ్రూప్ లో తేజస్విని, మాధవి, లక్ష్మీ లాలస, మంజులత 10, తస్లీమ్, చందన 9.7, బిఎస్సీ బయోటెక్నాలజీ లో జ్ఞానశ్రీ 10, తన్మయ 9.7, శ్రావణి, ఫర్హా 9.55, బిసిఏలో హర్షిత 9.65, ఆయేషా 9.25, యాస్మిన్, ప్రవల్లిక 9.20, బిఎస్సీ కంప్యూటర్ సైన్స్ లో లక్ష్మీప్రసన్న 9.65, శ్రీ ప్రియ 9.15, బికాం కంప్యూటర్స్ విభాగంలో హసీనా 9.30, హసీనా, పరిమళ 9.10, 2వ సెమిస్టర్ ఫలితాలలో 10 జీపిఏకు గానూ బిఎస్సీ జూవాలజీలో సబీనా, ముష్కాన్ 10, సహనా, గౌసియా, సుప్రియ 9.75, బిఎస్సీ బయోటెక్నాలజీ లో బ్లెసీనా 9.56, బిఎస్సీ కంప్యూటర్ సైన్స్ లో దీవెన, నాగ రచన 8.92, బిసిఏ విభాగంలో నాగశ్వేత 8.92, గంగా హరిత 8.75, బిబిఏ గ్రూప్ లో లక్ష్మీ ప్రవల్లిక 9.33, బికాం కంప్యూటర్స్ విభాగంలో హారిక 9.08, సాయి వైష్ణవీ 8.83 జీపిఏ సాధించారని వివరించారు. ఈ సందర్భంగా ఆదివారం కళాశాలలో కరస్పాండెంట్ తో పాటు డైరెక్టర్ ఫృధ్వి నారాయణ, వైస్ ప్రిన్సిపాల్ శారదా భవానీ, ఇంచార్జ్ ప్రిన్సిపాల్ రామమోహన్, అధ్యాపకులు గౌరీ శంకర్, మౌనయ్య, అజ్రా, గంగా భవానీ అభినందించారు.

## పూడికతీతపనులతోవంకలకు, కుంటలకు మహర్దశ

(మొదటి పేజీ తరువాయి)

టంగుటూరులో ఒక కుంట కుమ్మర పల్లెలో వంక మండల కేంద్రమైన రాజుపాళెం సమీపంలోని మదువంకలో పూడికతీత పనులకు మైనర్ ఇరిగేషన్ ద్వారా నిధులు మంజూరు అయ్యాయి ఒక్కో పనికి రూ 5 లక్షల చొప్పున 25లక్షలు నిధులు మంజూరు చేశారు టెండర్ల ప్రక్రియ ద్వారా గుత్తేదారులకు పనులు అప్పగించారు ఇప్పటికే గుత్తేదారులు పూడిక తీత పనులను మొదలు పెట్టారు ఇప్పటికైతేఈ పనులు వలన ఎన్నో ఉపయోగాలు ఉన్నాయి వర్షాకాలంలో కుంటలు నిండిరైతులకు ఎంతో ప్రయోజనకరంగా ఉన్నాయివంకల్లో పూడిక తీయడం వల్ల వంకలకుఇరువైపులా ఉన్న పంట పొలాలకు వర్షపు నీరు ప్రవహించకుండా ప్రయోజనం కానుంది గత టిడిపి ప్రభుత్వంలో నీరు-చెట్టు కింద చేపట్టిన పనులు ఎన్నో సత్ఫలితాలను ఇచ్చాయి కుంటలు వంకలు పూడికతీత పనులే కాకుండా జల సంరక్షణలో భాగంగా అప్పట్లో వంకలకు అడ్డంగా చెక్ డ్యాములు నిర్మించారు వేసవికాలంలో భూగర్భ జలాలు అడుగంటకుండా ఉపయోగపడ్డాయి ఇంకా ఇలాంటి పనులు పెద్ద ఎత్తున చేపట్టాలని ప్రజలు రైతులు కోరుతున్నారు.

## లేని పోని అభండాలు వేస్తే చూస్తూ ఊరుకోం

**టిడిపి నేత రఘునాథ్ రెడ్డి**
**ఆపత్రిక విలేకరి, యాజమాన్యంపై ఫిర్యాదు**



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** తనపై లేని పోని ఆరోపణలు, అభండాలు వేస్తే చూస్తూ ఊరుకునేది లేదని, లీగల్ గా నోటీసులు పంపిస్తామని తెలుగు దేశం పార్టీ సీనియర్ నేత, వేంపల్లె మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక నేతలతో కలిసి ఇడుపులపాయ ఆర్కేవ్యాలీ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈనెల 25న ట్రిపుల్ ఐటీలో ఘర్షణ జరిగిందని, ఆ ఘర్షణలో పాల్గొన్నట్లు ఓ దినపత్రికలో తప్పుడు కథనాలు వచ్చాయన్నారు. దీనిపై ఆయన ఖండిస్తూ ఆ రోజు హైదరాబాద్‌లో ఉన్నానని, ఎలాంటి ఫిర్యాదు అందనప్పటికి తనపై తప్పుడు కథనాలు ప్రచురించిన ఓపత్రిక విలేకరి, యాజమాన్యంపై, సిసి ఫూటేజీ ఇచ్చిన వారిపై చట్టపరమైన తగు చర్యలు తీసుకోవాలని పోలిసులకు ఫిర్యాదు చేశామన్నారు. మండల కన్వీనర్ రామమునిరెడ్డి, నాయకులు షబ్బీర్, వీరభద్ర, వేమాకుమార్, డక్కారమేష్, తక్కెల షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వాలు అందిస్తున్న రుణ,రాయితీ పథకాలపై నిరుద్యోగ యువతకు అవగాహన




పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల పట్టణంలోని మార్కెట్ యార్డులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలు నిరుద్యోగులకు అందిస్తున్న రుణ ,రాయితీ పథకాలపై పులివెందుల ఎమ్మార్పీఎస్ యువ నాయకులు సాకే చరణ్ కుమార్, కొమ్ము నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిరుద్యోగులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఇండస్ట్రియల్ సెంటర్ తరపున పవన్ హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిఎంఈజీపి, ఎం ఎస్ ఎం ఈ ద్వారా పరిశ్రమలు ఏర్పాటు చేసుకునేందుకు ప్రభుత్వము అందించే సబ్సిడీ పథకాల ద్వారా యువతకు అవగాహన కల్పించారు. హార్టికల్చర్ అధికారి మల్లేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు సబ్సిడీ రుణాలతోపాటు విత్తనములు, ఎరువులు అలాగే పొలం చుట్టూ కంచె వేసుకొనిటకు ప్రభుత్వం అందించే సబ్సిడీ పథకం ద్వారా లబ్ది గురించి వివరించారు, డాక్టర్ ఎం సుబ్బరాయుడు వెటర్నరీ డాక్టర్ మాట్లాడుతూ నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ ద్వారా అందించే రుణాలు 50 శాతం రాయితీ పొందవచ్చని తెలిపారు. డి ఆర్ డి ఎ వెంకటస్వామి మాట్లాడుతూ మహిళలకు అన్ని వ్యాపార రంగాలకు సున్నా వడ్డీతో రుణాలు ఏర్పాటు చేస్తుందని తెలిపారు. పులివెందుల ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ రవీంద్ర రెడ్డి మాట్లాడుతూ అన్ని ప్రమాద బీమా వర్తింపజేసే స్కీంలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ హెడ్మాస్టర్ నరసింహులు, ఉపాధ్యాయులు గురునాథం, ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి నాగమణి, యువ నాయకులు మదూరు గంగాల రాజు, పెద్ద రంగాపురం చిన్నరాజు , అంకాలమ్మ గూడూరు ఎమ్మార్పీఎస్ ప్రెసిడెంట్ గజ్జల బాబు అన్ని మండలాలకు చెందిన నిరుద్యోగ యువత, రైతులు, మహిళలు, ఎమ్మార్పీఎస్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నరు

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్:** పర్యావరణ పరిరక్షణ, సహజ పర్యావరణాన్ని రక్షించడానికి , కాలుష్యాన్ని నివారించడానికి మరియు పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవడానికి చర్యలు తీసుకోవడాన్ని సూచిస్తుంది. వ్యక్తులు, న్యాయవాద సమూహాలు మరియు ప్రభుత్వాలు చర్య తీసుకోవచ్చు. లక్ష్యాలలో ఇప్పటికే ఉన్న సహజ పర్యావరణం మరియు సహజ వనరుల పరిరక్షణ మరియు సాధ్యమైనప్పుడు, నష్టాన్ని సరిచేయడం మరియు హానికరమైన ధోరణులను తిప్పికొట్టడం ఉన్నాయి. అధిక వినియోగం , జనాభా పెరుగుదల మరియు సాంకేతికత ఒత్తిళ్ల కారణంగా , జీవభౌతిక పర్యావరణం క్షీణిస్తోంది, కొన్నిసార్లు శాశ్వతంగా. ఇది గుర్తించబడింది మరియు ప్రభుత్వాలు పర్యావరణ క్షీణతకు కారణమయ్యే కార్యకలాపాలపై ఆంక్షలు విధించడం ప్రారంభించాయి . 1960ల నుండి, పర్యావరణ ఉద్యమాలు బహుళ పర్యావరణ సమస్యలపై మరింత అవగాహనను సృష్టించాయి. మానవ కార్యకలాపాల పర్యావరణ ప్రభావం ఎంతవరకు ఉంటుందనే దానిపై భిన్నాభిప్రాయాలు ఉన్నాయి , కాబట్టి రక్షణ చర్యలు అప్పుడప్పుడు చర్చించబడతాయి.

**విధానాలు :-**

**స్వచ్ఛంద ఒప్పందాలు**

పారిశ్రామిక దేశాలలో, స్వచ్ఛంద పర్యావరణ ఒప్పందాలు తరచుగా కనీస నియంత్రణ ప్రమాణాలను దాటి ముందుకు సాగుతున్నందుకు గుర్తింపు పొందేందుకు కంపెనీలకు వేదికను అందిస్తాయి మరియు తద్వారా ఉత్తమ పర్యావరణ పద్ధతుల అభివృద్ధికి మద్దతు ఇస్తాయి. ఉదాహరణకు, భారతదేశంలో, ఎన్విరాన్‌మెంట్ ఇంప్రూవ్‌మెంట్ ట్రస్ట్ 1998 నుండి పర్యావరణ మరియు అటవీ రక్షణ కోసం పనిచేస్తోంది. లాటిన్ అమెరికా వంటి అభివృద్ధి చెందుతున్న దేశాలలో, ఈ ఒప్పందాలు తప్పనిసరి నియంత్రణకు అనుగుణంగా లేని గణనీయమైన స్థాయిలను పరిష్కరించడానికి ఎక్కువగా ఉపయోగించబడతాయి.

**పర్యావరణ వ్యవస్థల విధానం**

వనరుల నిర్వహణ మరియు పర్యావరణ పరిరక్షణకు పర్యావరణ వ్యవస్థల విధానం నిర్దిష్ట సమస్యలు మరియు సవాళ్లకు ప్రతిస్పందించడం కంటే నిర్ణయం తీసుకోవడంలో మొత్తం పర్యావరణ వ్యవస్థ యొక్క సంక్లిష్ట పరస్పర సంబంధాలను పరిగణనలోకి తీసుకోవడం లక్ష్యంగా పెట్టుకుంది. ఆదర్శవంతంగా, అటువంటి విధానం కింద నిర్ణయం తీసుకునే ప్రక్రియలు ప్రణాళిక మరియు నిర్ణయం తీసుకోవడానికి సహకార విధానంగా ఉంటాయి, ఇందులో అన్ని సంబంధిత ప్రభుత్వ విభాగాలలో, అలాగే పరిశ్రమ ప్రతినిధులు, పర్యావరణ సమూహాలు మరియు సమాజంలో విస్తృత శ్రేణి వాటాదారులు ఉంటారు. ఈ విధానం మెరుగైన సమాచార మార్పిడికి, సంఘర్షణ-పరిష్కార వ్యూహాల అభివృద్ధికి మరియు మెరుగైన ప్రాంతీయ పరిరక్షణకు ఆదర్శంగా మద్దతు ఇస్తుంది. పర్యావరణ పరిరక్షణలో మతాలు కూడా ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. ఉదాహరణకు, కాథలిక్ చర్చి దాని సామాజిక బోధనపై సంకలనం "ఖర్చులు మరియు ప్రయోజనాల ఆర్థిక గణనల ఆధారంగా మాత్రమే పర్యావరణ పరిరక్షణను నిర్ధారించలేము. మార్కెట్ శక్తుల ద్వారా తగినంతగా రక్షించబడని లేదా ప్రోత్సహించలేని వస్తువులలో పర్యావరణం ఒకటి" అని పేర్కొంది.

**అంతర్జాతీయ ఒప్పందాలు**



భూమి యొక్క అనేక వనరులు ముఖ్యంగా దుర్బలంగా ఉంటాయి ఎందుకంటే అవి వివిధ దేశాలలో మానవ ప్రభావాల ద్వారా ప్రభావితమవుతాయి. దీని ఫలితంగా, నష్టాన్ని నివారించడానికి లేదా సహజ వనరులపై మానవ కార్యకలాపాల ప్రభావాలను నిర్వహించడానికి బహుళ ప్రభుత్వాలు సంతకం చేసిన ఒప్పందాలను అభివృద్ధి చేయడానికి దేశాలు అనేక ప్రయత్నాలు చేస్తాయి. వాతావరణం, మహాసముద్రాలు, నదులు మరియు వాయు కాలుష్యం వంటి అంశాలను ప్రభావితం చేసే ఒప్పందాలు ఇందులో ఉండవచ్చు . ఈ అంతర్జాతీయ పర్యావరణ ఒప్పందాలు కొన్నిసార్లు చట్టబద్ధంగా కట్టుబడి ఉండే పత్రాలు, అవి పాటించనప్పుడు చట్టపరమైన చిక్కులను కలిగి ఉంటాయి మరియు ఇతర సమయాల్లో, సూత్రప్రాయంగా లేదా ప్రవర్తనా నియమావళిగా ఉపయోగించడానికి ఎక్కువ ఒప్పందాలు. ఈ ఒప్పందాలకు సుదీర్ఘ చరిత్ర ఉంది, కొన్ని బహుళజాతి ఒప్పందాలు 1910 నాటి నుండి యూరప్, అమెరికా మరియు ఆఫ్రికాలో అమలులో ఉన్నాయి. 1945 తర్వాత ఏర్పడిన అనేక అంతర్జాతీయ సాంకేతిక సంస్థలు పర్యావరణ ఇతివృత్తాలను ప్రస్తావించాయి. 1960ల చివరి నాటికి, పెరుగుతున్న పర్యావరణ ఉద్యమం సమన్వయంతో కూడిన మరియు సంస్థాగతీకరించబడిన అంతర్జాతీయ సహకారానికి పిలుపునిచ్చింది. 1972లో స్టాక్‌హోమ్‌లో ఐక్యరాజ్యసమితి మానవ పర్యావరణంపై సమావేశం జరిగింది, ఇది ఆరోగ్యకరమైన పర్యావరణ హక్కు అనే భావనను స్థాపించింది. దాని తర్వాత ఆ సంవత్సరం చివర్లో ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమం ఏర్పడింది. అత్యంత ప్రసిద్ధ అంతర్జాతీయ ఒప్పందాలలో కొన్ని 1997 క్యోటో ప్రోటోకాల్ మరియు 2015 పారిస్ ఒప్పందం ఉన్నాయి. 2021 అక్టోబర్ 8న, యుఎన్ఓ మానవ హక్కుల మండలి ఆరోగ్యకరమైన మరియు స్థిరమైన వాతావరణాన్ని పొందడం సార్వత్రిక హక్కుగా గుర్తిస్తూ ఒక తీర్మానాన్ని ఆమోదించింది. 48/13 తీర్మానంలో, కొత్తగా గుర్తించబడిన హక్కును అమలు చేయడానికి ప్రపంచవ్యాప్తంగా ఉన్న రాష్ట్రాలు కలిసి పనిచేయాలని మరియు ఇతర భాగస్వాములతో కలిసి పనిచేయాలని కౌన్సిల్ పిలుపునిచ్చింది. 28 జూలై 2022న, ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ "పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన మరియు స్థిరమైన వాతావరణంలో" జీవించే సామర్థ్యాన్ని సార్వత్రిక మానవ హక్కుగా ప్రకటించడానికి ఓటు వేసింది.

# దొంగతనాలు జరగకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## ఎస్ఐ ఎల్. తిమోతి



**కలసపాడు, మేజర్‌న్యూస్:** కలసపాడు మండలంలోని లింగారెడ్డి పల్లెలో ప్రజలతో ఎస్సై తిమోతి మాట్లాడుతూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ తిమోతి. తెలియజేశారు దొంగతనాలు జరగ కుండా మీ విలువైన వస్తువులు బంగారు వెండి నగదు జాగ్రత్తగా పెట్టుకోమని . మీ గ్రామంలో కుడా కొత్తవారు ఎవరైనా వస్తే స్థానిక పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని ఆయన తెలియ జేశారు. ఎలాంటి క్రొత్త వ్యక్తులు గ్రామాల్లో తిరిగినా వారి పూర్తి సమాచారం తెలుసుకొని అనుమానం వస్తె వెంటనే పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించ గలరని ప్రజలకు ఎస్సై తిమోతి తెలిపారు మరియు గ్రామములో దేవాలయాల దగ్గర ముఖ్యమైన ప్రదేశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే పూర్తి సమాచారం మన చేతుల లో ఉంటదని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పోలీసు సెట్టెం శీను, సుదర్శన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# పారదర్శకంగా మహిళా పోలీసుల బదిలీల కౌన్సిలింగ్

## ఉమ్మడి కడప జిల్లాకు చెందిన 646 మందికి బదిలీలు



**కడప క్రైమ్ - మేజర్‌న్యూస్:** సాధారణ బదిలీల్లో భాగంగా ఆదివారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో ఉమ్మడి కడప జిల్లాలో వివిధ సచివాలయంలో పనిచేస్తున్న మహిళా పోలీసులకు బదిలీల ప్రక్రియ పారదర్శకంగా చేపట్టామని కడప జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ తెలిపారు. ఈ కౌన్సిలింగ్ కు మొత్తం 646 మంది బదిలీల కౌన్సిలింగ్ ప్రక్రియకు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి గారు మహిళా పోలీసులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల మేరకు ర్యాంకింగ్ ప్రకారం పిలిచి పారదర్శకంగా గ్రామ, వార్డు మహిళా పోలీసుల బదిలీలు చేపట్టామన్నారు. బదిలీలు కోరుకునే ఉద్యోగిని తన తన స్వగ్రామం/వార్డు ఉండే సచివాలయం మినహా ఇతర సచివాలయాలను కోరుకోవాలని, ఖాళీల వారీగా ఉన్న సచివాలయాల ఆప్షన్లను కంప్యూటర్, ప్రొజెక్టర్ తెరపై ఉంచామని, అందులో మీకునచ్చిన సచివాలయాన్ని ఎంపిక చేసుకునే అవకాశం కల్పించామన్నారు. దివ్యాంగులు, మెడికల్, స్పౌజ్, జనరల్, తదితరులను వారి సమస్యల ప్రాతిపదికను పరిగణనలోకి తీసుకుని, వైద్యుల పర్యవేక్షణలో నిజ నిర్ధారణ చేసుకుని పారదర్శకంగా బదిలీలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్.పి (అడ్మిన్) కె.ప్రకాష్ బాబు, ఏ.ఆర్ అదనపు ఎస్పీ బి.రమణయ్య, స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పి ఎన్.సుధాకర్, డి.పి.ఓ ఏ.ఓ జ్యోతి, సూపరింటెండెంట్ లు, శ్రీనివాస నాయక్, సురేష్, క్లర్కులు ఏ8 అగస్టీన్, ఏ10 గురప్ప, ఐటి కోర్ టీమ్ కానిస్టేబుల్ విశ్వనాథ్, డి.పి.ఓ సిబ్బంది, మహిళా పోలీసులు పాల్గొన్నారు.



# మా భూమిని దౌర్జన్యంగా తీసుకున్న వారిపై చర్యలు తీసుకోవాలి

## బాధితుడు మహబూబ్ బాషా

**బద్వేల్, మేజర్‌న్యూస్ :** మాభూమి ని దౌర్జన్యంగా తీసుకున్న వారిపై చర్యలు తీసుకోవాలిబాధితుడు మహబూబ్ బాషా తెలిపారు. కాసినాయన మండలంమూలపల్లి గ్రామ చెందిన టి. మహబూబ్ బాషా తండ్రి చిన్నపఫక్రుద్దీన్ పొలం సర్వే నెం. 25లో 1.40 సెంట్లు పైకి 1.85 సెంట్లు భూమి సర్వే కొలతలు వేసి అప్పగించిన తరువాత తమ భూమినీ, మాభూమి అంటూ దౌర్జన్యంగా బడే సాబ్, మబూ సబ్ కుమారుడు మహబూబ్ బాషాల రౌడియిజముగా బెదిరింపులకు గురి చేస్తూ అనేక పద జాలముతో తిడితూ దాడి చేసి చంపుటకు వెనుకాడకుండా దాడి చేసి పత్రికల్లో రాయని విధంగా హసభ్య పదజాలంతో తిడుతూ భయాందోళనలుసృష్టించినాడని బాధితుడు టి మహబూబ్ బాషా, ఆంధ్రప్రదేశ్ దళిత గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాగుపోగి నారాయణ లు తెలిపారు. ఆదివారం ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ నిన్నటి మధ్యాహ్నం 3గంటలకు మూలపల్లె గ్రామం లో సర్వేనెంబర్ 25, 1.85 భూమిలో సర్వే చేసిన రాళ్ళను హద్దులను పెరికివేసి మీకు దిక్కున్నచోట చెప్పుకొండి అని అనేక భూతులు మాట్లాడినారు. అలాగే మాకు సాయంగా వచ్చిన దళిత నాయకులు నారాయణ ను మాదిగ నా కొడుకు వచ్చి చేస్తాడా వాని అంతు చూస్తా భూమి దగ్గరికి వస్తే



చంపుతాము కొలతలు వేసిన రాళ్ళను పగలగొట్టి హెచ్చరించినాడు. తమకు తగు నిఘాను, తగు రక్షణ కల్పించి తమపై దౌర్జన్యం చేసిన వారి పై కలెక్టర్, ఎస్పీ లు కఠిన చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని కోరారు.

# కేసీ రైతులకు ఊరట..!

## -జలాశయాలకు చేరుతున్న నీరు -ముందుగా వచ్చే నీరు వచ్చే అవకాశం -రైతుల్లో పేరుగుతున్న ఆశలు

(మొదటి పేజీ తరువాయి)

విడుదల అవుతుందని అందుకు తగ్గట్టుగానే రైతులు పనులు ప్రారంభించారు. దాదాపు 92 వేల ఎకరాల్లో పంటలు సాగు చేస్తున్నారు. ఆంధ్ర రాష్ట్రంలోని శ్రీశైలం ప్రాజె క్టులో క్రమేణా నీటిమట్టం పెరుగుతోంది. ప్రస్తుతం ఆ జలాశయానికి 1,15000క్యూసెక్కుల వరదనీరు వచ్చి చేరుతోంది. బయటకు నీటిని విడుదల చేయడం లేదు. జలాశయం పూర్తిస్థాయి నీటి మట్టం 885 అడుగులు, కాగా ప్రస్తుతం 867.20 అడుగులకు చేరింది. పూరి స్థాయి నీటినిల్వ 215.8070 టీఎంసీలకు గాను ప్రస్తు తం 146 టీఎంసీల నీరు చేరింది. ఇంకా జలాశ యానికి వరద నీరు కొనసాగుతోంది. ఇవే పరిస్థితులు అనుకూలంగా ఉంటే కొద్ది రోజుల్లోనే జలాశయం పూర్తి స్థాయిలో నిండే అవకాశం ఉందని జలవనరుల శాఖ అధికారులు అంటు. న్నారు. శ్రీశైలం ప్రాజెక్టులో ప్రస్తుతం ఉన్న ఈ స్థాయి నీటి మట్టం నుంచి రాయ లసీను జిల్లాలకు పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా నీరు విడుదల చేసే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో కేసీ కెనాల్ పరిధిలోని రైతులు ఈ ఏడాది కాలువలకు నీటి విడుదల ముందుగానే ఉండవచ్చని భావిస్తున్నారు. సాధారణంగా ప్రతి ఏటా ఆగస్టు నెల రెండోవారంలో అధికా రికంగా కేసీ కెనాల్ కు నీటి విడుదల జరుగు తుంది. అయితే ప్రస్తుత పరిస్థితులను బట్టి చూస్తే శ్రీశైలం ప్రాజెక్టుకు సకాలంలో నీరు చేరి నిండితే ముందుగానే కాలువలకు నీటి విడుదల ఉంటుందని భావిస్తున్నారు. అన్ని కలిసి వస్తే జూలై నెల రెండో వారం నుంచి ఆ నెల చివరి నాటికి గాని కెసి కెనాల్ కు నీరు విడుదల అయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. ఈ ప్రాంతంలో తగిన విధ బగా వర్షాలు లేవు. మే నెల మూడవ వారం నుంచి ఆడపాదడపా వర్షాలు కురుసినా సాధారణ వర్షపాతం నమోదు కాలేదు. అయినా ముందస్తుగా రైతులు వ్యవ సాయ పనుల్లో నిమగ్నమయ్యారు. భూములను దుక్కులు చేయడం, విత్తనాలు సేకరణ, ఎరువుల అన్వేషణ వంటి పనుల్లో రైతులు తలము నకలవుతు న్నారు. వరి పంటను సాగు చేసే రైతులు పచ్చిరొట్ట ఎరువుల కోసం జీలుగ, జనుము, పిల్లిపెసర వంటి విత్త నాల కోసం ప్రయత్నం చేస్తున్నారు. అయితే ప్రభుత్వం 50 శాతం సబ్సిడీతో విత్తనాలు రైతులకు పంపిణీ చేయడానికి సిద్ధం



శ్రీశైలం డ్యామ్ ( పాత చిత్రం)

చేస్తున్నారు. ఆక్కుదరు.డ గ్రామాలో శ్రీశైలం ప్రాజెక్టులో పెరుగుతున్న నీటిమట్టం అనుకున్నదానికంటే ముందే నీరు వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన రైతులు విత్తన పంపిణీ కార్యక్రమం వ్యవసాయ శాఖ అధికా రులు ప్రారంభించారు.మరో వారం రోజుల్లో పూర్తిస్థా యిలో రైతులందరికీ విత్తనాలు అందివ్వగల మని వా రు పేర్కొంటున్నారు. వాణిజ్య పంటలను సాగు చేసే రైతులు అన్ని సిద్ధం చేసుకుని పంట సాగుకు ప్రయత్నా లు చేస్తున్నారు. పసుపు పంట సాగు చేయడానికి భూ మిలో తగిన మేరకు నీటి శాతం లేకపోవడంతో వర్గం కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. వర్షం అను కూలిస్తే ఈ నెల ఆఖరిలో పసుపు పంట సాగు చేసే వీలుందని. రైతులు వివరిస్తున్నారు.ఇప్పటికీ అక్కడక్క డ అరటి, చెరుకు, పత్తి వంటి పంటలను సాగు చేయడం జరిగి ంది. ఏది ఏమైనా ఈ ఏడాది పైతట్టు ప్రాంతంలో కురుస్తున్న వర్గాలకు కృష్ణానది బేసిన్ లోని జలాశ యాలకు వరద నీరు వచ్చి చేరుతుంది. ఇదే పరిస్థితులు కొం తకాలం అనుకూలిస్తే జలాశయాలన్నీ నిండుకుండలా తయారవుతాయని నిపుణులు భావిస్తున్నారు. ఫలిత ంగా కెసికెనాల్ కూడా ముందుగానే నీరు విడు దలయ్యే సూచనలు కనిపిస్తున్నాయని రైతులు అంటున్నారు.

# మహాన్యూస్ ఛానల్ పై దాడికి జర్నలిస్టుల నిరసన

**కడప - మేజర్‌న్యూస్:** మహా న్యూస్ ఛానల్ పై జరిగిన దాడికి నిరసనగా కడపలో జర్నలిస్టులు నిరసన తెలిపారు. ఆదివారం కడప ప్రెస్ క్లబ్ నుండి కొత్త బస్టాండ్ సమీపంలోని అంబేద్కర్ సర్కిల్ వరకు జర్నలిస్టులు ర్యాలీ చేపట్టారు. కడప జిల్లా ఏపీయూడబ్ల్యూజే, జాప్ యూనియన్ల ఆధ్వర్యంలో జర్నలిస్టులు నిరసనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు నేతలు మాట్లాడుతూ.. మహాన్యూస్ ఛానల్ పై దాడి చేసిన వారీని మరియు దాడిచేయించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఇలాంటి దాడులు జర్నలిస్టుపై మరలా జరక్కుండా చూడాలని తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వాలను డిమాండ్ చేశాడు. జర్నలి స్టులపై దాడిని తీవ్రంగా ఖండించాడు నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే నాయకులు రామ సుబ్బారెడ్డి, రామాంజనేయులు రెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, జనసేన నాయకులు తుంగా రమణయ్య, జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్యనారాయణ




రెడ్డి, కడప జిల్లా అధ్యక్షులు మాదాల వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు ఎస్ గోవర్ధన్ రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు జంగిటి వెంకటసుబ్బారెడ్డి, కడప జర్నలిస్టులు, వివిధ సంఘాల స్టూడెంట్ నాయకులు, జనసేన నాయకులు తుంగా రమణయ్య వివిధ రాజకీయపార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత వైభవంగా శ్రీశ్రీశ్రీ ఏరువాక గంగమ్మ తల్లి వార్షికోత్సవం



**ఎర్రగుంట్ల మేజర్ న్యూస్:** ఎర్రగుంట్ల పట్టణ పరిధిలో శాంతినగర్ కాలనీలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ ఏరువాక గంగమ్మ తల్లి 28వ వార్షికోత్సవం ఆదివారం అత్యంత వైభవంగా జరిగింది. ఆలయ కమిటీ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లను చేశారు. ఆదివారం ఆషాడ శుద్ధ చవితి సందర్భంగా ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు వివిధ రకాలైన గణపతి పూజ, కలశ స్థాపన, పంచామృత అభిషేకాలు, కుంకుమార్చన తదితర కార్యక్రమాలను నిర్వహించారు అమ్మవారి దర్శనం కోసం వచ్చిన భక్తులందరికీ మధ్యాహ్నం సమయము అన్నదాన ప్రసాదం నిర్వహించారు. సాయంత్రం దేవాలయా నుంచి అమ్మవారి ఊరేగింపు కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా కోలాటం చెక్కభజన ల మధ్య సాంస్కృతి కార్యక్రమాలతో నాలుగు రోడ్ల కూడలి వరకు ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. అమ్మవారి పుట్టినరోజు సందర్భంగా నిర్వహించే ఈ మహోత్తర కార్యక్రమానికి భక్తులందరూ దాన, ధాన్య రూపంలో విరాళాలను ఇచ్చారు. అదేవిధంగా అమ్మవారికి ధరించిన చీరల వేలం పాట కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులను పొందారు.

# నిబంధనలు పాటించని వాహన దారులపై కఠిన చర్యలు తప్పవు

## ఎస్ఐ తిమోతి హెచ్చరిక



**కలసపాడు, మేజర్ న్యూస్:** కలసపాడు మండలంలోని శంకవరం దగ్గర ఆదివారం కలసపాడు పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ ఎల్. తిమోతి ఆ ధ్వర్యంలో వాహన తనిఖీ నిర్వహించారు. ఈసందర్భంగా యస్.ఐ. తిమోతి, మాట్లాడుతూ వాహనదారులు జాగ్రత్తలు పాటించకపోతే కఠిన చర్యలు తీసు కుంటామని వాహనములకు సంబంధిత పత్రాలు అడిగినప్పుడు చూపించాలి. త్రిబుల్ డ్రైవింగ్ మద్యం సేవించి వాహనం నడపడం లాంటి క్రియలు పాల్పడితే సహించేది లేదని ఆయన వాహనదారులను హెచ్చరించారు వాహనాలకు సరైన పత్రాలు లేని వాటికి జరిమానా విధించారు ఈ సందర్భంగా పోలీసు వారి నిబంధనలను పాటించ కుండా హెల్మెట్ లేకపోయినా మైనర్ యువకులు వాహనాలు నడిపిన ప్రభుత్వ నిబంధనలను పాటించకపోయినా అతిక్రమించినట్లయితే వాహనాలను సీజ్ చేయడంజరుగు తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది సెట్టం శ్రీను సుదర్శన్ పాల్గొన్నారు.

# మీడియా కార్యాలయంపై దాడి హేయమైన చర్య



**కడప రూరల్ మేజర్ న్యూస్:** తెలంగాణలో మహా న్యూస్ కార్యాలయంపై దాడి హేయమైన చర్య అని, దాడిని తీవ్రంగా ఖండిస్తు న్నామని లోక్సత్తాపార్టీ జిల్లా అధ్యక్షులు దేవర శ్రీకృష్ణ పేర్కొన్నారు. హౌసింగ్ బోర్డ్ కాలనీలోని ఆ పార్టీ కార్యాలయంలో ఆదివారం దేవం శ్రీకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా కీలక భూమిక పోషిస్తున్న మీడియా, పత్రికల విలేకరులపై దాడులు జరుగుతూనే ఉన్నాయని అన్నారు. బహిరంగంగా దాలులకు పాల్ప డడం ప్రజాస్వామ్య విరుద్ధమన్నారు. జర్నలిస్టులపై దాడులు జరిగితే, దాడు లకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని, సుప్రీం కోర్ట్ చెప్పినా దాడులకు పాల్పడడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. కార్యాలయంపై దాడికి పాల్పడిన వ్యక్తులను గుర్తించి, తక్షణం అరెస్టు చేయాలని తెలం గాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# మానవత్వం చాటుకున్న ఎంపీ



**పులివెందుల మేజర్ న్యూస్** కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి మానవత్వం చాటుకున్నారు. వివరాల్లోకి వెళితే ఆదివారం సాయంత్రం పట్టణంలోని స్థానిక జేఎన్టీయూ కాలేజీ సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగిం ది. తొండూరు మండలం కృష్ణం గారి పల్లె నుంచి పాల ఆటో పులివెందులకు వస్తుండగా జేఎన్టీయూ సమీపంలోకి రాగానే అక్కడ చెత్త కాగితాలు ఏరుకునే గుర్తు తెలియని వ్యక్తి రోడ్డు దాటుతుండగా ఆ వ్యక్తినీ ఆటో ఢీ కొట్టి ఆటో పల్టీ పడింది.. దీనితో కాగితాలు ఏరుకునే గుర్తు తెలియని వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా ఆటోలో ప్రయాణిస్తున్న కృష్ణంగారి పల్లెకు చెందిన షబానా, శంషాద్ అని మహిళలకు స్వల్ప గాయాల య్యాయి. అదే ఆటోలో ప్రయాణి స్తున్న కృష్ణంగారి పల్లెకు చెందిన హనుమంత్ రెడ్డికి నడుము భాగంలో గాయం కావడంతో అతను లేవలేని స్థితిలో రోడ్డుపైనే పడిపోయాడు. ఆ సమ యంలో అటువైపుగా పులివెందులకు వస్తున్న ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి తన కాన్వాయ్ నీ ఆపి క్రిందకు దిగి గాయాల పాలైన హనుమంత్ రెడ్డిని పరామర్శించి అప్పటికి అక్కడికి 108 వాహనం గాని చేరుకోక పోవడంతో తన సెక్యూరిటీ వాహనం ద్వారా స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలిం చాలని అనుచరులకు ఆదేశించారు. దీంతో ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి సెక్యూరిటీ వాహ నంలో హుటాహుటిన గాయాలైన హనుమంత్ రెడ్డిని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

# మాల మహానాడు జాతీయ అధ్యక్షురాలికి సన్మానం



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్** మాలమహానాడు జాతీయ అధ్యక్షురాలు మచ్చా నాగ మల్లేశ్వరి ఆదివారం పోరుమామిళ్ళకు రావడం జరిగింది. అనంతరం ఆమె పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆమె మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహములకు చాలా చోట్ల అవమానపరుస్తున్నారని అలా చేసిన వారిపై కఠినమైన చర్యలు తప్పని సరిగా తీసుకుంటామని, రాజ్యాంగ నిర్మాత అయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహానుభావుడు అని ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ముత్యాల ప్రసాద్ రావు, పోరుమామిళ్ల మండల జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, జి శ్రీనివాసులు. చాటకొండ విజయ్ నాగదాసరి వీరయ్య. కేశవ. పెట్లు వెంకటేశ్వర్లు యువ నాయకులు పాల్గొన్నారు.

# శిల్పారామంలో ఉల్లాసంగా..ఉత్సాహంగా..!



**కడప టౌన్ మేజర్ న్యూస్:** మనం నిత్యం తీరికలేని జీవితాన్ని గడుపుచున్నాము. ఒక ఆదివారం మన కుటుంబంతో కలసి ఆనందంగా గడపడానికి సరైన వేదిక కడప శిల్పారామం అని చెప్పవచ్చు. ఆదివారం ఆటవిడుపు గా అధిక సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో వెలసిన మన కడప శిల్పారామం ఆనందాలకు నిలయంగా మారిందని శిల్పారామం పరిపాలనా అధికారి ఎస్.కృష్ణ ప్రసాద్ తెలిపారు. చిన్న పెద్ద తేడా లేకుండా వివిధ రకాల ఆటల సముదాయాలు, రకరకాల వంటకములు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రజలను ఆనందింప చేయడానికి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగా ఆదివారం సాయంత్రం సాంస్కృతిక కళావేదిక మీద డ్రీం మీడియా సుజాత వారి సహకారంతో కడప నగరానికి చెందిన కిషోర్ డాన్స్ పల్లె జానపదాలు, శాస్త్రీయ నృత్యాలు, సినీ నృత్యాలతో ప్రేక్షకులను అదరహో అనిపించాయి. మతమ కరతాళ ధ్వనులతో వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం శిల్పారామం పరిపాలన అధికారి యస్. కృష్ణ ప్రసాద్ పర్యవేక్షణలో నిర్వహించారు. శిల్పారామం రామచంద్రయ్య, పాల్గొన్నారు

# మహా న్యూస్ కార్యాలయంపై దాడి హేయమైన చర్య




**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** మహా న్యూస్ కార్యాలయంపై దాడి హెయమైన చర్య అని ప్రొద్దుటూరు జర్నలిస్టులు పేర్కొన్నారు. ఆదివారం ఈ విషయమై స్థానిక ప్రెస్ క్లబ్ నుండి కొర్రపాడు రోడ్డు లోని పాత బస్టాండ్ వద్ద వున్న అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహిం చారు. అనంతరం రోడ్డు పై బైఠాయించి నిరసన వ్యక్తం చేసి హైదరాబాదులోని మహా న్యూస్ ప్రధాన కార్యాలయం పై దాడి చేసిన టిఆర్ఎస్ నేతలు దుండగులను కఠినంగా శిక్షించాలని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ విషయమై పాత్రికేయులు మాట్లాడుతూ భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# లక్కిరెడ్డిపల్లె ఎంపీపీ ని కలిసిన ఎర్రగుంట్ల జడ్పిటిసి సభ్యుడు

**ఎర్రగుంట్ల మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లాలోని లక్కిరెడ్డిపల్లె ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డిని ఆదివారం ఆయన గృహంలో కడప జిల్లా ఎర్రగుంట్ల జడ్పీటీసీ సభ్యుడు తమ్మిశెట్టి బాలయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల ఓ కేసులో జైలుకు వెళ్లి బెయిల్ పై విడుదలైన లక్కిరెడ్డిపల్లె ఎంపీపి మద్దిరేవుల సుదర్శన్ రెడ్డిని కలిసి పరామర్శించారు. కుటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి వైఎస్ఆర్సిపి నాయకులను కార్యకర్తలను లక్ష్యంగా చేసుకుని తప్పుడు కేసులు నమోదు చేస్తూ జైలు పాలు చేస్తూ ఉన్నారని జెడ్పీటీసీ సభ్యుడు తమ్మిశెట్టి బాలయ్య ఆవేద వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దన పాడు గ్రామ సర్పంచ్ మార్తల సాంబశివారెడ్డి పాల్గొన్నారు.



# నేడు సభాభవన్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

## డీఆర్వో విశ్వేశ్వరనాయుడు

**కడప ప్రతినిధి – మేజర్ న్యూస్** ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఇప్పటికే ప్రారంభించిన మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని డీఆర్వో విశ్వేశ్వర నాయుడు ఆదివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని డిఆర్వో కోరారు. ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ను ఈ సోమవారం సభాభవన్ లో నిర్వహిస్తున్నట్లు డీఆర్వో విశ్వేశ్వర నాయుడు తెలిపారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు లినమోదు చేసుకోవడానికి మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్‌వెబ్ సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చును. ప్రజాఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల, మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామన్నారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో కూడా సమర్పించుకోవచ్చునన్నారు.

**డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమం**

డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని సోమవారం ఉదయం 9.30 నుండి 10 గంటల వరకు జరుగుతుందన్నారు. ప్రజలు 08562-244437 ల్యాండ్ లైన్ నెంబరుకు ఫోన్ చేసి తమ సమస్యలను విన్నవించుకోవచ్చునన్నారు. ప్రజలు ఈవిషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీఆర్వో ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# దళితులపై ఎందుకు ఇంత వివక్ష

## ముస్లిం సమైక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ సలావుద్దీన్




**కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** రాష్ట్ర వ్యాప్తంగా భూములు అన్యాక్రాంతం, అక్రమాలు, దాడులు, దౌర్జన్యాలు, అత్యాచారాలు, మొదలైనవి ఎక్కడ జరిగిన అవి దళితుల మీదనే జరుగుతున్నాయని, దళితులు అంటే ఎందుకు ఇంత వివక్ష చూపుతున్నారని, ముస్లిం సమైక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ సలావుద్దీన్ ఉన్నారు. ఆదివారం దళిత గిరిజన హక్కుల పోరాట సంఘం ఆధ్వర్యంలో కడప ఆర్డీవో కార్యాలయం నందు నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు 14వ రోజు ఆయన పూలమాల వేసి దీక్షలను ప్రారంభించారు మాట్లాడుతూ దళితులు అన్ని రంగాలలో వెనకబడి ఉన్నారని, వారి సమస్యలను పరిష్కరించడంలో పాలకులు, అధికారులు, అంతే వెనకబడి ఉన్నారని, దళితుల సమస్యలు ఎవరికి పట్టడం లేదని, ఆర్డిఓ కార్యాలయం నందు 14 రోజులుగా వారు రిలే నిరాహర దీక్షలు చేస్తూ ఉంటే అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. పాత కడప దళితులు చేస్తున్న దీక్షలు ఎంతో న్యాయమైనవని, వారి భూమి వారికీ చెందాలని దీని కోసం ముస్లిం సమైక్యవేదిక వీరి పక్షాన నిలబడుతుందని మీరు చేస్తున్న న్యాయ పోరాటానికి సంపూర్ణ మద్దతు తెలుపుతూ రానున్న రోజుల్లో ప్రత్యక్ష పోరాటంలో పాల్గొంటామని తెలిపారు. దీక్షలో పాల్గొన్న వారు, హనుమంతు, వెంకటసుబ్బయ్య, ఓబులేసు, పాలమ్మ, ఓబుళమ్మ, దళిత గిరి జన హక్కుల పోరాట సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకటేష్, మడగలం ప్రసాద్, గ్రామస్తులు చిన్నసుబ్బయ్య పాల్గొన్నారు.

# పాఠశాల విద్యార్థులకు రూ.6వేలు అకౌంట్‌లో జమ

**కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** (సమగ్ర శిక్షా అభియాన్ కింద కేంద్రం మరియు రాష్ట్రాల మధ్య నిధుల పంపిణీ నిష్పత్తి 60:40 గా ఉంటుంది. అంటే, 60శాతం నిధులను కేంద్ర ప్రభుత్వం భరిస్తే, 40% నిధులను మన రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుంది.)

1) పాఠశాలలకు వెళ్లే ప్రతి విద్యార్థికి పది నెలలకు గాను రూ.6వేలు అకౌంట్లో జమ చేస్తారు.

2) అర్హతలు: విద్యార్థి యొక్క పాఠశాల దూరం ఒక కిలోమీటర్ కంటే ఎక్కువ ఉన్న విద్యార్థులు ఈ పథకానికి అర్హులు.

మొదటి దశలో : పది జిల్లాల్లో పైలెట్ ప్రోగ్రాం కింద ప్రారంభించి, సుమారు 600 పాఠశాలలు, 10,000 మంది విద్యార్థుల కు ఈ పథకాన్ని అమలు చేయనున్నారు.

డబ్బులు ఎలా చెల్లిస్తారు: విద్యార్థుల యొక్క తల్లిదండ్రుల కు ఖాతాలకు డబ్బులు డైరెక్ట్ ట్రాన్స్‌ఫర్ చేయబడతాయి.

**ఈ ప్రోగ్రాం ముఖ్య ఉద్దేశ్యం ఏమిటి?:**

పాఠశాలలో విద్యార్థుల హాజరు పెంచడం, డ్రాప్‌అవుట్ శాతాన్ని తగ్గించడం, తల్లిదండ్రులపై పడుతున్నా రవాణా చార్జిల భారా న్ని తగ్గించడంతో విద్యార్హతల్లో మెరుగుదల వస్తుంది. ఈ పథకం "సమగ్ర శిక్ష అభియాన్" ఆధారంగా అమలవుతుంది.

**అమలు చేసే విధానం:**

జూలై నెల 5న విద్యార్థులు తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి ఈ ప్రోగ్రాంపై తుది నిర్ణయం తీసుకున్నారు. విద్యార్థులను ఆటో లేదా పబ్లిక్ బస్సుల ద్వారా తరలించేందుకు స్పష్టత ఇవ్వనున్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల అకౌంట్‌కి డబ్బులను డైరెక్ట్ బ్యాంకు ట్రాన్స్ఫర్ ద్వారా అసిస్టెంట్ చేయబడుతుంది.

**అప్లికేషన్ ప్రాసెస్ ఎలా?:**–కొత్తగా విద్యార్థులకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కూడా అందుబాటులోకి తీసుకొచ్చారు.

–ఉచితంగా ఆర్టీసీ బస్సు సౌకర్యానికి దరఖాస్తు చేసుకోవడానికి buspassonline.apsrtconline.in వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకో వచ్చు.



– 12 ఏళ్లలోపు ఒక విద్యార్థులకు , 15 ఏళ్లలోపు బాలికలకు బస్సు పాస్ ఉచితం

– 20 కిలోమీటర్ల పరిధిలో ప్రయాణించే విద్యార్థులకు ప్రయోజనం చేకూరనుంది.

బస్సు పాస్ పొందడానికి క్రింది సర్టిఫికెట్స్ కావాలి:

- స్కూల్ బోనఫైడ్ సర్టిఫికెట్
- విద్యార్థి యొక్క ఆధార్ కార్డు
- విద్యార్థి పాస్పోర్ట్ సైజ్ ఫోటోగ్రాఫ్
- విద్యార్థి ఒక డేటా స్కూల్ హెడ్మాస్టర్ ద్వారా ఆన్లైన్లో అప్లోడ్ చేయాలి.

**ముఖ్య గమనిక:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన స్కూల్ ట్రావెల్ అసిస్టెన్స్ ప్రోగ్రాం కేవలం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మాత్రమే. ప్రస్తుతానికి పైలెట్ ప్రాజెక్టు కింద కొన్ని జిల్లాల్లోని ఇది అమలు చేస్తున్నారు. త్వరలో అన్ని జిల్లాల్లో ఈ ప్రోగ్రాం ని ప్రారంభించడం జరుగుతుంది

# అనాథ వృద్ధురాలికి అంత్యక్రియలు

**ఎర్రగుంట్ల మేజర్ న్యూస్:** అభి ట్రస్ట్ ఆధ్వర్యంలో వృద్ధురాలికి అంత్యక్రియలు నిర్వహించారు. ఎర్రగుంట్ల మండలం, తిప్పలూరు గ్రామంలో ఎద్దుల పెద్ద శేషమ్మ వృద్ధాశ్రమం లో నంద్యాల జిల్లా, చాపరాల గ్రామానికి చెందిన వెంకటమ్మ (57) అనారోగ్యంతో మృతి చెందింది. ఈ విషయాన్ని ఆశ్రమం నిర్వాహకుడు నాగేంద్ర అభి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కు డాక్టర్ ఎన్.విజయ బాబుకు విషయం తెలుపగా అక్కడికి వెళ్లి సాంప్రదాయ పద్ధతిలో అంతక్రియలు నిర్వహించారు. ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ఎన్ విజయ్ బాబు, నాగేంద్ర ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాథలను అభాగ్యులను ఆదరించడం అన్నం పెట్టడం అంత్య క్రియలు చేయటం మహా పుణ్యకార్యం అన్నారు, ఎవరు లేకుండా మరణించిన వారికి మేమున్నామంటూ అనాథగా కాకుండా సంప్రదాయ పద్ధంగా అంత్యక్రియలు నిర్వహిస్తున్నామని అన్నారు, ఎన్ని కష్టాలొచ్చినా ఎదుర్కొంటూ దైవాను గ్రహంతోనే కార్యక్రమాలన్నీ ట్రస్ట్ ద్వారా చేస్తున్నామని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎద్దుల ఆదిశేషయ్య సురేంద్ర , కన్నయ్య, ట్రస్ట్ సభ్యులు, పాల్గొన్నారు..



# డిగ్రీ హానర్స్ సెమిస్టర్ ఫలితాలలో రాణీ తిరుమల దేవి విద్యార్థులకు చక్కని ఫలితాలు

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** యోగి వేమన యూనివర్సిటీ ఏప్రిల్ మే నెలలో నిర్వహించిన రెండు నాలుగు ఆరు డిగ్రీ హానర్స్ పరీక్ష ఫలితాలలో స్థానిక మైదుకూరు రోడ్డు లోని రాణి తిరుమల దేవి కాలేజ్ ఆఫ్ సైన్సెస్ విద్యార్థిని విద్యార్థులు చక్కటి ప్రతిభను కనపరిచి యూనివర్సిటీ స్థాయిలో అత్యధిక జీపీఏ పాయింట్స్ సాధించారని కళాశాల కస్పాండెంట్ ఎల్. తరుణేంద్ర శేఖర్, ప్రిన్సిపల్ టి. చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ ఫలితాలలో మూడో సంవత్సరం బీఎస్సీ బయోటెక్నాలజీ హానర్స్ లో కె ఎస్ రోషన్ 10 /10, వైవి స్రవంతి 10/10, మూడో సంవత్సరం బీఎస్సీ కంప్యూటర్ సైన్స్ హానర్స్ లో బి సువర్ణ 10/ 10, ఫైజా 10/ 10, మూడో సంవత్సరం బీకాం కంప్యూటర్ అప్లికేషన్ హానర్స్ లో ఏ చంద్రకళ 10/10, రోస్నా నౌరిన్ 10/10 సాధించారు. అలాగే రెండవ సంవత్సరం నాలుగవ సెమిస్టర్ లో బిఎస్సి బయోటెక్నాలజీ హానర్స్ లో ఏ వైష్ణవి 10/10, బి సెరీన మహబూబ్ 9.85, రెండవ సంవత్సరం నాలుగవ సెమిస్టర్ బిఎస్సి కంప్యూటర్ సైన్స్ హానర్స్ లో ఎం వీర భార్గవి 9.45, జి. అశ్విని 9.3, రెండవ సంవత్సరం నాలుగో సెమిస్టర్ బీకాం కంప్యూటర్ అప్లికేషన్ హానర్స్ లో ఎస్ గౌసియా 9.2, బి చౌడేశ్వరి 9.1 మొదటి సంవత్సరం రెండవ సెమిస్టర్ బీఎస్సీ కంప్యూటర్ సైన్స్ హానర్స్ లో ఏ శైలజ 9.25, ఎం హర్షిత 9.42, మొదటి సంవత్సరం సెకండ్ సెమిస్టర్ బయోటెక్ హానర్స్ లో కే లావణ్య 9.25, ఎన్ స్నేహ 9.25, మొదటి సంవత్సరం సెకండ్ బికాం కంప్యూటర్ అప్లికేషన్ హానర్స్ లో ఏం రాణి 9.42, ఎస్బి రాహిన్ 9.17 జిపిఏ సాధించారని వివరించారు. ఇంతటి మంచి ప్రతిభ కనబరిచిన వీరిని ఆదివారం కరెస్పాండెంట్, ప్రిన్సిపల్ తో పాటు ఇన్చార్జి ప్రిన్సిపల్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎస్ వెంకటేశ్వర రెడ్డి అధ్యాపకులు అధ్యాపకేతర బృందం వారిని అభినందించారు.



# మహా న్యూస్ కార్యాలయం పై దాడి హేయమైన చర్య



**కడప రూరల్ మేనేజర్ న్యూస్:** హైదరాబాదులో మహా న్యూస్ కార్యాలయం పై దాడి హేయమైన చర్య అని టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి మండిపడ్డారు. అంబేద్కర్ కూడలిలో ఆదివారం గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ పత్రికలు, న్యూస్ ఛానల్ జరుగుతున్న పరిణామాల ను వార్తల రూపంలో ప్రజలకు తెలియపరిచే ప్రసార సాధనాలని, అటువంటి కార్యాలయాలపై దాడులను తీవ్రంగా ఖండిస్తున్నానని చెప్పారు. ఫోన్ టాపింగ్ నుండి ప్రజల దృష్టిని మరల్చడానికి ఇలాంటి నీచమైన దాడులకు ఒడిగట్టడం ఏ మాత్రం సరికాదని చెప్పారు. దాడికి పాల్పడిన వారు ఎంతటి వారైనా అరెస్టు చేసి, కేసు నమోదు చేసి, కార్యాలయానికి జరిగిన నష్టాన్ని వారి నుండి వసూలు చేసి, ఇలాంటి ఘటనలు జరగకుం డా చర్యలు తీసుకోవా లన్నారు.

# మహాన్యూస్ కార్యాలయంపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్




**కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాదులో ఇటీవల మహా టీవీ న్యూస్ ఛానల్ ప్రధాన కార్యాలయంపై భారత్ రాష్ట్ర సమితి పార్టీకి చెందిన గూండాలు దాడి చేయడం అమానుషమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ విమర్శించారు. కడపలో ఆదివారం జర్నలిస్టు సంఘాలు నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న అనంతరం ఆయన మాట్లాడారు. రాజ్యాంగబద్ధంగా నాల్గవ మూల స్తంభంగా దేశ ప్రజాస్వామ్యాన్ని మీడియా కాపాడుతుందన్నారు. ఇందుకు మీడియా బాధ్యత వహిస్తుందన్నారు. సమాజంలోని రాజకీయాలను ఇతరత్రా సమస్యలను సమీక్షించి వార్తా కథనాలను ప్రసారం చేయడం సాధారణ విషయం అన్నారు. అయితే టిఆర్ఎస్ పార్టీకి సంబంధించి జరిగిన డిబేట్ సాకుగా చూపి మా టీవీ న్యూస్ ఛానల్ పై దాడి చేయడాన్ని కాంగ్రెస్ పార్టీ ఖండిస్తోంద న్నారు. దాడి చేసిన దుండగులపై తెలంగాణలోని అధికార కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుందని తెలిపారు. ఆ దుండగులను వెంటనే అరెస్ట్ చేశారని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయిలో దర్యాప్తునకు ఆదేశించిందన్నారు. దాడి గురించి తెలిసిన వెంటనే పోలీసు అధికారుల బృందం మహా న్యూస్ ఛానల్ కార్యాలయాన్ని సందర్శించి దర్యాప్తు మొదలెట్టినట్లు తెలిపారు. దాడి పూర్తిగా మీడియా స్వేచ్ఛపై దాడిగా పేర్కొన్నారు. ఇందుకు బాధ్యులైన టిఆర్ఎస్ అధిపతులు కే. చంద్రశేఖర రావు, కే.రామారావు లు పూర్తిగా బాధ్యత వహించాలని హెచ్చరించారు.

# మహాన్యూస్ కార్యాలయంపై దాడిని ఖండించిన బద్వేల్ మీడియా ప్రతినిధులు



**బద్వేల్ మేజర్ న్యూస్..**తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోని మహా న్యూస్ కార్యాలయంపై జరిగిన దాడిని ఖండిస్తూ బద్వేల్ ఏబీడబ్ల్యూజే బద్వేల్ అధ్యక్షుడు భూమిరెడ్డి వెంకటేష్ మరియు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతి నిధులు గాడిని ఖండించారు. కార్యాలయంపై దాడికి నిరసనగా ఆదివారం బద్వేల్ పట్టణంలోని ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు భారీ ర్యాలీ నిర్వహిం చారు. పత్రిక, మీడియా మిత్రులు మాట్లాడుతూ మీడియా రంగానికి స్వేచ్ఛకు భంగం కలిగించే ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన వారు, కార్యాలయంపై దాడి చేసిన వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకొని కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ర్యాలీ అనంతరం బద్వేల్ అర్బన్ పోలీస్ స్టేషన్‌ను చేరుకొని ఎస్ఐ సత్యనారాయణకు మెమోరాండం అందజేశారు. ర్యాలీలో పలువురు మీడియా మిత్రులు పాల్గొని సంఘీభావం వ్యక్తం చేశారు.

# టిడిపి సీనియర్ నాయకులు రామ సుబ్బారావుకు పరామర్శ



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్** పోరుమామిళ్ల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కనమర్లపూడి రామ సుబ్బారావు కు ఆదివారం భారతీయ జనతా పార్టీ, జనసేన పార్టీ నాయకుల ఆయనను పరామర్శించారు. ఇటీవల ఆయన అనారోగ్యానికి గురై కర్నూల్ కామినేని హాస్పిటల్ నందు చికిత్స పొంది పోరుమామిళ్లలోని తన నివాసం లో విశ్రాంతి తీసుకుంటున్నారు.బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమణాచారి నా రోజు, బద్వేల్ అసెంబ్లీ కోకన్వీనర్ పల్లంశెట్టి పండరి , పోరు మామిళ్ల బిజెపి మండల అధ్యక్షుడు నారిసెట్టి నాగేంద్ర, మాజీ మండల ప్రధాన కార్యదర్శి వంకదారి జయరాం,మండల ఉపాధ్యక్షుడు కందు కూరి చెన్నయ్య,జనసేన మండల కార్యకర్త తమ్మిశెట్టి రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# పత్రికా రంగంపై దాడి చేయడం దుర్మార్గం

## ఎన్.డి. విజయ జ్యోతి, డీసీసీ అధ్యక్షురాలు ఖండన

**కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** నిన్నటి రోజు హైదరాబాద్ నందు మహా న్యూస్ కార్యాలయం మీద బిఆర్ఎస్‌పార్టీ దుండగులు చేసిన దాడిని హేయమైన చర్యగా ఈ దాడిని విజయ జ్యోతి తీవ్రంగా ఖండించింది, ఆదివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేశారు. పత్రికలు,, న్యూస్ ఛానల్స్ జరుగుతున్న పరిణామలానే వార్తల రూపంలో ప్రజలకు తెలియజేప్పే భాధ్యత తీసుకుంటాయి,, మహా న్యూస్ ముందునుంచి ప్రజల పక్షాన ఉంటూ వాస్తవలను వెలుగులోకి తెచ్చే ప్రయత్నం చేస్తూ ఉంటుంది... ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో పీకల లోతుకు కురుకు పోయిన కెసిఆర్ కేటిఆర్‌లు ప్రజల దృష్టి మరల్చేందుకే ఇలాంటి నీచమైన కార్యక్రమం చేపట్టారు, తెలంగాణ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి బేషజాలకు పోకుండా ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని సిబిఐ కి అప్పగించి ఈ బిఆర్ఎస్ నాయకులను చట్ట ప్రకారంచర్య తీసుకోవలసిందిగా అభ్యర్థిస్తున్నాను దాడికి పాల్పడ్డ వారు ఎంతటి వారైనా సరే అరెస్ట్ చేసి కేసులు నమోదు చేసి,, కార్యాలయనికి జరిగిన నష్టాన్ని దాడిచేసిన వారినుంచే వసూలు చేసి జైల్లో వేసి పత్రికా స్వేచ్ఛ ను కాపాడాలని, ముమ్ముందు ఇలాంటి ఘటనలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవలసిందిగా కోరుకుంటున్నాను.

# భారత గణాంక శాస్త్ర పిత

## ప్రశాంత్ చంద్ర మహలనోబిస్ జయంతి



**కడప్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** భారతీయ గణాంకాల పితామహుడుపిసి మహలనోబిస్ జూన్ 29, 1893 న పశ్చిమ బెంగాల్ లోని కలకత్తా (ఇప్పుడు కోల్‌కతా) లో జన్మించారు. భారతదేశంలో మొదటి ప్లానింగ్ కమిషన్‌లో సభ్యుడు, రెండవ పంచవర్ష ప్రణాళిక రూపకర్త, ఎంతో ముందు చూపుతో లక్షాలను నిర్ధేశించుకొని, పంచవర్ష ప్రణాళికలను రూపొందించిన మహనీ యుడు పి.సి. మహలనోబిస్. కలకత్తాలో ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్‌ను స్థాపించిన మహా వ్యక్తి కూడా ఆయనే. నేషనల్ శాంపుల్ సర్వే ఆర్గనైజేషన్ స్థాపనకు కూడా కృషి చేసిన వ్యక్తి. ప్రపంచంలో ప్రఖ్యాత కేంబ్రిడ్జి విశ్వ విద్యాలయంలో గణాంక శాస్త్రవేత్తగా పని చేశారు. గణాంక శాస్త్రంలో పి.సి. మహలనోబిస్ అందించిన సేవలను గుర్తించి, భారత ప్రభుత్వం 1968వ సంవత్సరంలో భారతదేశ రెండవ అత్యున్నత పౌర పురస్కారమైన 'పద్మ విభూషణ్' అవార్డును ప్రధానం చేసింది. పి.సి. మహలనోబిస్ జయంతిని పురస్కరించుకొని ప్రతీ సంవత్సరం ఒక గణాంక అంశమును నేపథ్యంగా తీసుకొని జూన్ 29న జాతీయ గణాంక దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించడం జరుగుతోంది.

# సగిలేరు గురుకుల పాఠశాల తరలించడం ఎంతవరకు సమంజసం : పిసిసి సభ్యులు అన్వర్



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్.** బద్వేల్ నియోజకవర్గంలోని పోరుమామిళ్ల, కలసపాడు, కాశినాయన,బి కోడూరు మండల విద్యార్థులకు దాదాపు 30 సంవత్సరముల నుండి అన్ని వసతులతో చక్కగా రూపొందించిన సగిలేరు గురుకుల పాఠశాలను తరలించడం మంచిది కాదని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పీసీసీ సభ్యులు అన్వర్ పేర్కొన్నారు. ఈ పాఠశాల ఏర్పాటు చేసినప్పటి నుంచి ఇప్పటివరకు కొన్ని వేలమంది విద్యార్థులకు విద్యా బోధన అందించిందని ఆయన గుర్తు చేశారు. ఇప్పుడు మహా గురుకులం పేరుతో మైదుకూరు నియోజక వర్గం బ్రహ్మంగారిమఠం మండలం తోట్లపల్లిలో ఉన్నటువంటి గురుకుల పాఠశాలలో విలీనం చేయడం సబబు కాదని, తోట్లపల్లి గురుకుల పాఠశాలలో సగిలేరు గురుకుల విద్యార్థులను కలిపిన తోట్లపల్లి గురుకుల పాఠశాలలో భవనాలు, సదుపాయాలు ఆ మేరకు లేవని ఆయన గుర్తు చేశారు. సగిలేరులో ఉన్నటువంటి భవనాలను మరమ్మత్తులు చేసి, ఇక్కడే అన్ని సదుపాయాలను సమకూర్చి బద్వేల్ నియోజకవర్గానికి ఉన్న ఏకైక గురుకుల పాఠశాల అయిన, సగిలేరు పాఠశాలను తరలించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు. పాఠశాలను తరలించకుండా ప్రజా ప్రతి నిధులు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని ఆయన కోరారు.

# మహా టివిపై దాడి అప్రజాస్వామికం

## డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



**వేంపల్లె మేజర్ న్యూస్:** మహా టివి ప్రధాన కార్యాలయంపై బిఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు భౌతిక దాడి చేయడం అప్రజా స్వామికం అని ఏపిసిసి ముఖ్య అధి కార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి అన్నారు. నిందితులను తెలంగాణ ప్రభుత్వం చట్ట ప్రకా రం చర్యలు తీసుకోవాలని కోరారు. ఎక్కువ మంది పిల్లల్ని కనమని, జనాభా పెరగాలని ఏపిసిఎం చంద్రబాబు చెప్పడం శోచనీయం అన్నారు. ఇప్పటికే జనాభా ఎక్కువై అనేక ఇబ్బందులు పడుతున్నామని వెల్లడించారు. సగిలేరు గురుకుల పాఠశాలను కొనసాగించాలని తులసిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

సూర్య www.suryaa.com
KADAPA కడప జిల్లా
30 - 06 - 2025 సోమవారం

# పిచ్చికుక్క దాడి తో తీవ్రంగా గాయపడిన చిన్నారి

### గాయపడిన చిన్నారినివెంటనే ఆసుపత్రికి తరలింపు
### సిబ్బందితో గాలించి పిచ్చికుక్కను చంపేసిన వైనం
### ప్రమాదంపై స్పందించిన మున్సిపల్ కమిషనర్





**బద్వేల్ మేజర్ న్యూస్..** బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని అపరాధి వీధికి చెందిన చిన్నారి బయట ఆడుకుంటున్న సమయములో ఉన్నఫలంగా చిన్నారిపై కుక్క దాడి చేయడంతో చుట్టుపక్కల ఉన్న ప్రజలు తల్లిదండ్రులు అమ్మాయిని రక్షించేందుకు వెంబడించడంతో అక్కడి నుంచి పారిపోయిన పిచ్చికుక్క కోసం ఎంత గాలించిన దొరకకపోవడంతో వెంటనే మున్సిపల్ అధికారులకు తెలియజేసారు. అప్పటికే పిచ్చికుక్క అదే వీధిలో మరి ఇద్దరిని చిన్నారులను గాయపరిచినట్లు స్థానికులు తెలిపారు.కుక్క చిన్నారిపైదాడి చేసిన విషయం తెలిసిన వెంటనే తక్షణమే స్పందించిన మునిసిపల్ కమీషనర్ నరసింహారెడ్డి సిబ్బందితో వీధులలో గాలించి గాయపరిచి కుక్కను చంపడం తో వీధి వాసులు ఊపిరి పీల్చున్నారు. మున్సిపల్ కమిషనర్ ఈ సందర్భంగా మాట్లాడుతూఅబ్బరాతి వీధిలో కుక్కదాడి చేయడంతో ముగ్గురికి గాయాలయ్యాయి వారిని స్థానికులు వైద్యచికిత్స కొరకు ప్రభుత్వ ఆసుపత్రిలో తరలించగా వారిని పరామర్శించేందుకు మున్సిపల్ కమిషనర్ చేరుకొని చిన్నారుల తల్లిదండ్రులకు ధైర్యం చెబుతూ అవసరమైతే మెరుగైన చికిత్సలు చేయిస్తామని హామీఇచ్చారు. అనంతరం ఆసుపత్రి సూపరిడెంట్ డాక్టర్ సుబ్బారెడ్డి గారిని అడిగి వివరాలు తెలుసుకొని ప్రథమ చికిత్స చేయించి వారిని తన కారులో మెరుగైన చికిత్స కోసం స్థానికంగా ఉన్న సంజీవని హాస్పిటల్‌కు తీసుకెళ్లి చికిత్స చేయించారు. కుక్క దాడిలో గాయపడిన వారి వారికి మెరు గైన చికిత్స అందజేయాలి మున్సిపల్ కమిషనర్ డాక్టర్ను కోరారు.

బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని అబ్బ రాధివీధిలో పిచ్చికుక్క దాడిలో గాయపడిన చిన్నారి ఆరోగ్యం గురించి రితీష్ రెడ్డి వివరాలు అడిగి తెలుసుకుని అవసరమైతే మెరుగైన చికిత్స అందిం చాలని సంజీవిని హాస్పిటల్ డాక్టర్ కోట సుమన్ సూచించారు..

# మహాన్యూస్‌పై దాడికి నిరసనగా సంఘీభావ ర్యాలీ




**పులివెందుల మేజర్ న్యూస్** హైదరాబాదులోని మహా న్యూస్ కార్యాలయం పై టీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు చేసిన దాడిని నిరసిస్తూ పులివెందుల పట్టణంలో సంఘీభావ ర్యాలీని నిర్వహించారు ఆదివారం ఉదయం జరిగిన ఈ ర్యాలీలో భారతీయ జనతా పార్టీకి చెందినటువంటి నాయకులు ఫే డ్ రాష్ట్ర డైరెక్టర్ వంగల శశిభూషణ్ రెడ్డి , తెలుగుదేశం పార్టీ నాయకులు, మైలవరం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తుగుట్ల రాఘవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ పులివెందుల నియోజకవర్గం ఇన్చార్జి ధ్రువ కుమార్ రెడ్డి పులివెందుల మండల అధ్యక్షులు అనిల్ కుమార్ రెడ్డిలతో పాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు సంఘీభావాన్ని తెలుపుగా పులివెందుల పట్టణంలోని వివిధ వార్తా సంస్థలలో పనిచేసే విలేకరులు సంఘీభావాన్ని తెలిపి ర్యాలీ నిర్వహించారు ఈ ర్యాలీ పులివెందుల పట్టణంలోని పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద నుంచి కచేరి రోడ్డు మీదుగా నాలుగు రోడ్ల కూడలిలోని గాంధీ విగ్రహం వద్దకు నిర్వహించారు ముందుగా పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం ఈ ర్యాలీని చేపట్టారు ఈ సందర్భంగా మహాన్యూస్ పై దాడిన నిరసిస్తూ నాయకులు ఖండన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ విలేకరులు దేరంగుల కృష్ణయ్య అల్లం రంగనాయకులు పత్రిక సహచర్ల అందరూ ఖండన తెలుపుతూ సంఘీభావాన్ని తెలియజేశారు .

# మానవత సంయుక్త కార్యదర్శిగా ఎన్నిక

### శాలువతో ఘన సత్కారం



**వేంపల్లె మేజర్ న్యూస్:** మానవత స్వచ్ఛంద సేవా సంస్థ జిల్లా సంయుక్త కార్యదర్శిగా కావాలి కృష్ణతేజ ఎన్నికయ్యారు. ఆదివారం రాయచోటిలో నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం అట్టహాసంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన ఆ పదవి ప్రమాణ స్వీకారం చేశారు. కార్యవర్గ సభ్యులు శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా సమాజంలోని నిరాశ్రయుల పట్ల బాధ్యత కలిగి ఉంటామని, సేవే లక్ష్యంగా ముందుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో మానవత వేంపల్లె శాఖ చైర్మన్ బి.చక్రపాణిరెడ్డి, అధ్యక్షుడు పోతిరెడ్డి శ్రావణ్, చల్లా బాలాజీ తదితర ఉమ్మడి జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి సేవలో సినీ నిర్మాత రాజేశ్వర రెడ్డి



**బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్** ప్రముఖ పుణ్యక్షేత్రమైన బ్రహ్మంగారిమఠం లోని జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామిని ఆదివారం ప్రొద్దుటూరులో ఉన్న సినీ హబ్ గ్రూప్ థియేటర్స్ అధినేత సినీ నిర్మాత ఎస్ఆర్ఐటి విద్యా సంస్థల చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి శ్రీ వీర బ్రహ్మేం ద్ర స్వామిని తన స్నేహితులుతో కలిసి ఆది వారం దర్శించుకున్నారు. మఠం సిబ్బంది ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.



# లకులిశ విగ్రహం ప్రత్యేకం కర్రను పట్టుకున్న ఈశ్వరుడు

### పుష్పగిరిలో ఎన్నో అద్భుత శిల్పాలు
### రచయిత చరిత్ర కారుడు బొమ్మిశెట్టి రమేష్

**వల్లూరు మేజర్ న్యూస్** అత్యంత ప్రసిద్ధి చెందిన దక్షిణ కాశీ పంచ నది క్షేత్రం పుష్పగిరిలోని శ్రీ వైద్యనాధేశ్వర స్వామి ఆలయంలో ఉన్న లకులిశ విగ్రహం రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రత్యేకమని మైదుకూరుకు చెందిన రచయిత చరిత్రకారుడు బొమ్మిశెట్టి రమేష్ అన్నారు, లకులశ అంటే కర్రను పట్టుకున్న ఈశ్వరుడుని అర్థమని ఆయన చెప్పారు, లకులిశున్ని గుర్తించడానికి ఈ విగ్రహం ప్రత్యేక సాక్షం అన్నారు, 9వ శతాబ్దంలోని రాష్ట్ర కూటుల కాలంలోనిదని వివరించారు, శతాబ్దం కాలం గురించిన విషయాలను ప్రముఖ స్తపతి వాస్తు శిల్పకళ వచస్పతి ఈమని శివనాగిరెడ్డి తనకు చెప్పారని వెల్లడించారు, లకులిష పాశుపత శైవ వ్యవస్థాపకులని పాశుపత సూత్ర గ్రంధాన్ని రచించింది ఈయనేనని రచయిత చెప్పారు, సదుర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు పుష్పగిరి శ్రీ వైద్యనాదేశ్వర స్వామి ఆలయంలో ఉన్న వీర గల్లుల సముదాయంలో లకులిశ విగ్రహాన్ని చూడవచ్చున్నారు..

# రాజ్యాంగ నిర్మాతను అనమానిస్తే సహించం

### మాల మహానాడు జాతీయ మహిళ అధ్యక్షురాలు మంచ నాగ మల్లేశ్వరి



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ను అనమానిస్తే సహించమని మాల మహానాడు జాతీయ మహిళ అధ్యక్షురాలు మంచ నాగ మల్లేశ్వరి తెలిపారు. ఆదివారం ఆమె రోడ్డు మార్గాన హైదరాబాద్‌కు వెళ్తూ జిల్లా అధ్యక్షుడు భాస్కర్ ఆధ్వర్యంలో పాత బస్టాండ్ సర్కిల్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి సత్కరించారు. అనంతరం మాట్లాడుతూ అంబేద్కర్ అంటే ఎస్సీ ఎస్టీలకు మాత్రమే కాదు అందరికీ పూజ్యుడని తెలిపారు. రాజ్యాంగాన్ని రచించిన వ్యక్తి మీద చెప్పులు దండలు వేయడం విగ్రహాలను పగలగొట్టడం దారుణం అన్నారు. అధికార మదంతో చేస్తున్న ఈ సంఘటనలను మాల మహానాడు ఖండిస్తోందన్నారు. అంబేద్కర్‌ని అవమానించిన కించపరిచిన వాళ్ళు ఒళ్ళు దగ్గర పెట్టుకొని నడుచుకోవాలని హెచ్చరించారు. అంబేద్కర్ ఆశాభావంతో ఆయన సిద్ధాంతాలతో మేము ముందుకు వెళుతున్నామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కడప జిల్లా యూత్ లీడర్ పందిటి రాజేష్, జిల్లా కార్యదర్శి సునీల్, ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షులు పవన్ ప్రొద్దుటూరు తాలూకా అధ్యక్షులు స్వరూప్ వీర కిరణ్‌కుమార్, కళ్యాణ్ బాబు, హ్యూమన్ రైట్స్, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ముత్యాల ప్రసాద్ రావు , హ్యూమన్ రైట్స్, వెంకటన్న ఎదళిత నాయకులు పాల్గొన్నారు.

# నేడు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశ భవనం సోమవారం ఉదయం 10:30 గంటలకు కౌన్సిల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు మునిసిపల్ ఛైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మిదేవి నాగరాజు పేర్కొన్నారు. ఈ సమావేశంలో అజెండా లో పేర్కొన్న అంశా లపై ప్రధానంగా చర్చ జరుగుతుందని తెలిపారు. కావున కౌన్సిల్ సభ్యు లు, కో ఆప్షన్ మెంబర్లు పాల్గొనాలన్నారు.